



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 1, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## కాంగ్రెస్ పార్టీకి ఓటడిగే హక్కు లేదు



- ఎర్రగడ్డ డివిజన్‌లోని కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- ఎన్నికల హామీల అమలుపై సీఎం నోరు మెదపట్లేదన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- జూబ్లీహిల్స్‌లో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయంటూ మండిపాటు
- ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం.. ఈసారి బీజేపీని గెలిపించాలని వినతి

## జమ్మూకశ్మీర్ పాపం కాంగ్రెస్‌దే

- మొత్తం కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని సర్దార్ పటేల్ సంకల్పించారు
- అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందుకు అనుమతించలేదు
- కాంగ్రెస్ తప్పులకు మనం మూల్యం చెల్లించాల్సి వస్తోంది
- చొరబాటుదారులపై ఇక నిర్ణయాత్మక యుద్ధం
- ప్రధానమంత్రి మోదీ స్పష్టీకరణ
- ఏక్తానగర్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్



## మంత్రిగా అజహరుద్దీన్ ప్రమాణ స్వీకారం

విమానాశ్రయం నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు సీఎం రేవంత్



హైదరాబాద్: మాజీ క్రికెటర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజహరుద్దీన్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇంగ్లిష్ లో అల్లా సాక్షిగా అజహరుద్దీన్ ప్రమాణం చేశారు. ఉదయం 12:26 నిమిషాలకు ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఐదు నిమిషాల్లో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ముంబై నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చి అక్కడి నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు వచ్చారు. అజారుద్దీన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు సహచర మంత్రులు (కొండా సురేఖ, సీతక్క మినహా)

(మిగతా 2వ పేజీలో)





## సీనియర్లకు కీలక పదవులు..

- సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌కు కేబినెట్ హోదా
- తెలంగాణ సర్కార్ కీలక నియామకాలు
- ప్రభుత్వ సలహాదారుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా పరంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీలోని ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలకు కేబినెట్ హోదాతో కూడిన ముఖ్యమైన పదవులను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. రామకృష్ణరావు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు (గవర్నమెంట్ అడ్వైజర్)గా

(మిగతా 2వ పేజీలో)

## బాధితులకు భరోసా

- ఇల్లు మునిగితే 15 వేలు.. పూర్తిగా కూలితే ఇందిరమ్మ ఇల్లు
- పశువులు చనిపోతే 50 వేలు.. జీవాలకు 5 వేల చొప్పున..
- మొంథా తుపాను బాధిత రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ
- వరంగల్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- 12 జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం ఉందన్న సీఎం
- వరద నష్టంపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశం
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచన
- నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక
- శాఖల మధ్య సమన్వయం లేకనే సమస్యలు
- హనుమకొండ కలెక్టరేట్ సమీక్షలో ముఖ్యమంత్రి



వరంగల్ : మొంథా తుఫాన్ కారణంగా సంభవించిన వరదల్లో మృతులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల తో వరంగల్ ఉమ్మడి జిల్లా వరద నష్టంపై శుక్రవా రం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో12 జిల్లాల్లో మొంథా తుఫాను సృష్టించిన బీభత్సానికి రాష్ట్రవ్యాప్తంగా పంటలు గ్రామాలు, పట్టణాలు తీ వ్రంగా నష్ట పోయాయని చెప్పారు. వరంగల్ నగరంలోని వరద బాధితులకు ఇంటికి రూ.15 వేలు ఇస్తామని, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ స్పెషల్ కోటలో ఇంటి పట్టాలు ఇస్తామని అన్నారు. గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని, నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని, ఇసుక మేటల తొలగింపునకు ఎకరాకు ఎన్ఆర్‌జిఎస్ కింద రూ.లక్ష కింద సాయం అందజేస్తామని వెల్లడించారు. వరదల్లో నష్టపోయిన వరంగల్ ను త్వరగా పునరుద్ధరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం సిఎం, తన సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఏరియల్ సర్వే నిర్వహించిన అనంతరం హనుమకొండ=వరంగల్ జిల్లాల కేంద్రాల్లోని వరద ముంపునకు గురైన పోతననగర్, సమ్మయ్యనగర్ బాధితులను స్వయంగా కలుసుకున్నారు. వారి ఇళ్లలోకి పోయి వారితో సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం అండగా ఉందంటూ బాధితులను ఓదార్చారు. అక్కడి నుండి హన్మకొండ నయీంనగర్ బ్రిడ్జిని సందర్శించి నాలాను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. హన్మకొండ కలెక్టరేట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి బృందం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో వరంగల్ ఉమ్మడి జిల్లా వరద నష్టంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా జరిగిన నష్టంపై అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో సమీక్షలు చేసి అన్ని శాఖల అధికారులు కలెక్టర్లు సమన్వయంతో క్షేత్ర స్థాయి పర్యటన చేసి నివేదికలను అందించాలని ఆదేశించారు. ఆ నివేదికలను కేంద్రానికి పంపించాలని వచ్చిన నష్టంపై కేంద్రం నిధులు కేటాయించి ఆదుకోకపోతే

(మిగతా 2వ పేజీలో)



## గురుకుల పాఠశాలలో 55 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

## రేవంత్ సర్కారు హైడ్రా బుల్డోజర్‌తో వేల ఇళ్లు కూల్చింది

- పేదల శాపాలే కాంగ్రెస్‌కు ఉరితాళ్లయి చుట్టుకుంటాయ్
- 4 లక్షల జూబ్లీహిల్స్ ఓటర్ల తీర్పుతో 4 కోట్ల ప్రజల గోస తీరుతుంది
- పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు పోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?
- షేక్‌పేట రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





## యుద్ధ రీతుల్లో పెనుమార్పులు

సవాళ్లకు తగ్గట్టుగా సంసిద్ధం కావాలి

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి





# అతిథుల కోలాహలం మధ్య సూధం వారి వివాహ మహోత్సవం

### నూతన వధూవరులు
### నవీన్ సాగర్- మనిషా లను ఆశీర్వదించిన బంధు మిత్రులు

### వివాహానికి హాజరైన ప్రముఖ నాయకులు, పాత్రికేయులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సగర సంఘం నాయకులు



రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం ద్వారకా మహి నగర్ వాస్తవ్యులు సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూదం శేఖర్ సాగర్ – నిర్మల కుమారుడు నవీన్ సాగర్– మనిషా ల వివాహం మన్నెగూడ వేద కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ వివాహ మహోత్సవానికి బంధుమిత్రులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సగర సంఘం నాయకులు, పలు రాజకీయ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, వివాహ మహోత్సవంలో నవీన్ సాగర్ తాత గొల్లూరి రాములు సాగర్, మామలు గొల్లూరి మురళి సాగర్, గొల్లూరి శ్రీధర్ సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ నగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, మొగిలి లక్ష్మణ్ సాగర్, అక్కనపల్లి వీరయ్య, కల్లెట్ల నర్సింగ్ సాగర్, వడ్డేపల్లి నరసింహ సాగర్, బకారం వెంకటేష్ సాగర్, గొల్లూరి శ్రీశైలం సాగర్, కరుణాకర్ సాగర్, సూధం వారి బంధుమిత్రులు తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శిశు విక్రయాలపై అవగాహన



దేవరకొండ అక్టోబర్ 31 వార్తా మిర్రర్ : శిశు విక్రయాలు చట్టరీత్యా నేరమని ఆడపిల్లలను లింగ వివక్ష త లేకుండా ఉన్నతమైన చదువులు చదివించాలని సూపర్వైజర్ చిట్టెమ్మ అన్నారు. దేవరకొండ మండలం ముదిగొండ సెక్టార్ పరిధిలో శుక్రవారం నాడు అంగన్వాడి కేంద్రాలలో శిశువిక్రయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో తండాలలో సిసివిక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. శిశు విక్రయాలు తీవ్రమైన నేరమని ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తుందని ఆ పథకాలను వారికి వివరించారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలని రెండవసారి గర్భం దాల్చిన గర్భిణీ ఇంటిని గృహ సందర్శన చేసి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రూ పాలు బిడ్డకు పట్టించాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అంగన్వాడీ టీచర్లు రూప్లీ శాంతాబాయి పద్మ సునీత విజిత ధోళి రమణ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

### దేవరకొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో రన్ ఫర్ యూనిటీ
### రన్ ఫర్ యూనిటీ లో విద్యార్థులతో పాల్గొన్న ఏఎస్పి మౌనిక

దేవరకొండ అక్టోబర్ 31 వార్త మిర్రర్ : దేశ ఐక్యతకు కృషి చేసిన ధీశాలి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన150 వ జయంతి అక్టోబరు 31వ తేదీన “జాతీయ ఐక్యత దినోత్సవం”గా జరుపుకుంటున్నట్లు దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలో మీనాక్షి సెంటర్ నుండి స్థానిక బస్టాండ్ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులుతో కలిసి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక మాట్లాడుతూ భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన జయంతి రోజైన అక్టోబరు 31వ తేదీన “జాతీయ ఐక్యత దినోత్సవం”గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిందని, ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దేశ ప్రజలను ఐక్యతా భావన వినిపించిన సర్దార్ పటేల్ ఆదర్శనీయుడని, స్వేచ్ఛా, స్వాతంత్రం ఫలాలను మనమందరం పొందుతున్నట్లు ఆమె తెలిపారు. ఆయన భారత హోం శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంలోని 565 సంస్థానాలను భారత




ప్రభుత్వంలో ఆయన విలీనం చేయడం జరిగిందనీ, ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఏర్పాటు చేయుటకు నాంది పలికినట్లు ఏఎస్పీ మౌనిక వివరించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సిఐ వెంకట్ రెడ్డి ఎస్ఐలు మౌనిక, నారాయణరెడ్డి, రాజు కానిస్టేబుల్ హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.



### నీళ్ల లింగస్వామి గౌడ్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 31( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నీళ్ల లింగస్వామి గౌడ్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈరోజు వారి నివాసంలో లింగస్వామి గౌడ్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో అందె యాదయ్య, చిలువేరు అంజయ్య, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు గౌడ్, రిపోర్టర్ సింగం కృష్ణ, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

### పున్న దినేష్ సుస్మితల వివాహ వేడుకల్లో పాల్గొన..దేప భాస్కర్ రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 : మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల గణేష్ కుమారుడు పున్న దినేష్ సుస్మితల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,గట్ల రవీంద్ర బొడ్డుపల్లి మహేందర్ పగడాల ఎల్లయ్య, లింగా స్వామి గౌడ్, దినేష్ సింగ్, పెద్దవూర సైదులు, హంస భాస్కర్,జగన్నాథం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు...

### బీజేపీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని షేక్‌పేట్ డివిజన్‌లోని ఓయూ కాలనీ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ డివిజన్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసా నిచ్చిన పార్టీ బీజేపీ అయితే, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, అనిల్ గౌడ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, నరసింహరాజు, వరలక్ష్మి, ధీరజ్, అన్సారీ, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, బబ్లూ సింగ్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్ , స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### తిమ్మాపురం అంగన్వాడి కేంద్రంలో
## శిశు విక్రయాలపై అవగాహన

నేరేడుగోమ్ము అక్టోబర్ 31 వార్త మిర్రర్ : నేరేడుగోమ్ము మండల పరిధిలో తిమ్మాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శిశు విక్రయాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ చంద్రకళ సూపర్వైజర్ మేరీ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ శిశు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఇటీవల కాలంలో అనేక రకాల శిశువిక్రయాలు జరుగుతున్నాయని అది తీవ్రమైన నేరమని ఆమె పేర్కొన్నారు. ఆడపిల్లలను ఉన్నతమైన చదువులు చదివించాలని లింగ వివక్షత చూపకుండా పుట్టిన ప్రతి బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలని వారు తెలియజేశారు. రెండోసారి గర్భం ధరించిన గర్భిణీ ఇంటిని గృహ సందర్శన చేసి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అదేవిధంగా బిడ్డ పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తల్లులు గ్రామ ప్రజలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు

#### ఎంపికైన విద్యార్థులను అభినందించిన నేరేడు గోమ్ము మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

నేరేడు గోమ్ము అక్టోబర్ 31వార్త మిర్రర్::::: నేరేడు గోమ్ము మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు నల్గొండ జిల్లా స్థాయి అండర్–14, అండర్ –17 విభాగంలో ఎంపికైనట్లు పీడీ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఖాదర్ మెమోరియల్ కళాశాలలో జరిగిన పోటీలలో మా పాఠశాల నుండి అండర్– 17 విభాగంలో ఎస్.మిట్టి, జి.మహాలక్ష్మి, కె.రంగ ఎంపిక అయ్యారని,అండర్–14 విభాగంలో ఎన్.మాధవి,రాధిక,కే.చందు,ఎన్.శ్రీకాంత్ ఎంపిక అయినట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో విద్యార్థిని,విద్యార్థులు ఎంపిక అయిన సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష అభినందనలు తెలియ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని, ప్రాంతానికి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆటలలో మంచి నైపుణ్యంతో పాటు చదువుపై కూడా శ్రద్ధ వహించాలని ఆమె తెలిపారు. మానసికంగా చదువుతోపాటు క్రీడలు కూడా జీవిత లక్ష్యాలకు దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కోటేష్,లాలు, గణేష్, రాజ్యలత, చందు,ఆంజనేయులు, సునీత మొదలైన వారు పాల్గొన్నారు.



### స్థానిక సమస్యలపై డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేసిన ఆర్యనగర్ వాసులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 31....తార్నాక డివిజన్ పరిధిలోని ఆర్య నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ని ఆర్య నగర్ లోని సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. రైల్వే ట్రాక్ దగ్గర ఉన్న సిసి రోడ్, ఆర్య నగర్ కమ్యూనిటీ హాల్ ఆర్య నగర్ యువకులకు ఎక్సర్సైజ్ కిట్ జిమ్, ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆర్య నగర్ లో గవర్నమెంట్ మరుగు దొడ్డి స్థలాన్ని కొంతమంది కబ్జా చేయడం జరిగిందని వారికి ఫిర్యాదు చేశారు. సమస్యలని వెంటనే పరిష్కరిస్తానని సంబంధిత అధికారులతో మాట్లాడి చర్చిస్తానని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, హేమంత్ కుమార్, చంద్రమౌళి, కుమార్ షాను తదితరులు పాల్గొన్నారు.



### గర్దాసు చంద్రకళ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 31( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రం లోని గర్దాసు చంద్రకళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. అంద యాదయ్య యాదవ్, చిలువేరు పాల అంజయ్య, దూసరి వెంకటేశం గౌడ్,గునిగంటి రాజు గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, పత్రికా విలేఖరి సింగం కృష్ణ, చిలివేరు శ్రీశైలం, బానోతు కిరణ్ నాయక్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 31జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో సుమారు 120 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వ్యాధి ప్రధానంగా వ్యాధి గ్రస్త జీవాల నుండి ఆరోగ్యమైన జీవాలకు సోకుతుంది. ఈ వ్యాధికి కారణమైన వైరస్ వ్యాధి గ్రస్త జీవాల లాలాజలంలో, విసర్జితాలలో ఉంటుంది. పశువులను రవాణా చేసే సమయంలో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. వ్యాధి సోకిన పశువులలో జ్వరం 103 నుండి 105ఎఫ్ వరకు ఉంటుంది. నోటిలో మరియు కాలి గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయి. వ్యాధి సోకినపుడు చూడి పశువులు ఈడ్చుకు పోయే అవకాశం కూడా ఉంటుంది. పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా నష్టం కలుగుతుంది. అశ్రద్ధ చేసినపుడు వ్యాధి ముదిరి పశువు చనిపోయే ప్రమాదం కూడా ఉంది. వ్యాధి గ్రస్త పశువులను వేరు చేసి యాంటీబయాటిక్, అంటి ఇన్ఫ్లమేటరీ, బలపు మందులను పశు వైద్యుని చేత తగిన చికిత్స చేయించాలి. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డాక్టర్ నరేష్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు మిర్యాల నాగేందర్ రెడ్డి, వాసం శివ కుమార్ , కార్యాలయ సహాయకులు




షేక్ అహ్మద్, పోచయ్య, రైతులు వెంకట సుబ్బారావు, మంగలారపు మహేష్, వెంకటేశం, మందుల రాజాం తదితరులు పాల్గొన్నారు.





## దాతృత్వం చాటుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్.

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 31( వార్త మిర్రర్): నారాయణపురం గ్రామానికి చెందిన వడ్డేపల్లి లింగమ్మ మరియు కంకణాలగూడెం గ్రామనికి చెందిన సిరిపంగి నర్సమ్మ వీరు ఇద్దరు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు అనే విషయం ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నకు తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించి ఇద్దరికీ నెల రోజులు సరిపడా మందులు ఇప్పించడం జరిగింది ఈ యొక్క మెడిసిన్ ను ఫౌండేషన్ సభ్యులు వారికి అందించారు ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్, ఓర్సు విజయ్ ఎలిజల శ్రీను పట్నం బాలకృష్ణ, మహేష్, జనగాం సతీష్, శంకర్, బద్దం రాజు, కదారి రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ పలు కాలనీలలో అభివృద్ధి పనుల శంకుస్థాపన...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ లలో 2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యూజీడీ) పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యూజీడీ) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని ,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు యూజీడీ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్చైమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా



పనిచేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యూ జి డి పైప్ లైన్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జి ఏం హరిశంకర్, డి జి ఏం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదలకు సేవ చేయడమే లక్ష్యం

### - మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ అక్టోబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన పల్లె రామచంద్రమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం రూ “5000 రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ డైరెక్టర్ దారా బంగారయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు దార రమేష్, గుండాల చెన్నయ్య, కొండం విష్ణు, దార ప్రవీణ్ ,ఉడుతాల గణేష్, శివాజీ గౌడ్ , పాల్గొన్నారు
.

### పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం

### ఏర్పాటు చేసిన వనస్థలిపురం పోలీసులు వనస్థలిపురం పోలీసులు

### రక్తదానం చేసిన వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది



ఎల్బీనగర్,31 అక్టోబర్,:పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని 04 పోలీస్ స్టేషన్లు కలిసి మిత్ర బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. చింతలకుంట పల్లవి గార్డెన్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 60 మంది సివిల్ సభ్యులు మరియు పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజానికి సేవ చేయడం ద్వారా వారి స్ఫూర్తిని కొనసాగించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వనస్థలిపురం ఏసీబీ కాశిరెడ్డి వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీబీ కాశిరెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో వనస్థలిపురం ఇన్స్పెక్టర్ చోటా మహేష్ గౌడ్, వనస్థలిపురం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి. రాజేష్,అబ్దుల్లాపూర్మేట్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి,హయత్నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్,మీర్పేట్ ఇన్స్పెక్టర్ శంకర్,డివిజన్ ఎస్ఐలు గిరీష్ కుమార్, రవి నాయక్, అనిల్ రెడ్డి, రవి నాగరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఈ మహత్తర సేవలో భాగస్వాములు అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం ..

### పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి సుజాత కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంర్ఫ్ లోక్ ద్వారా మంజూరైన 2,70,000/- రెండు లక్షల డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి ఏం ఆర్ ఎఫ్ చెక్ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని తెలిపారు. .కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి సుజాత కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 2,70,000/- రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మంజూరి అయినవి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు .అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పి ఏ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేని చంద్రకాంత్ రావు , బ్రిక్ శ్రీనివాస్, గోపాల్, లింగం, సత్యనారాయణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ రాయికల్ ఆధ్వర్యంలో త్రీకె రన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 31

భారతదేశ మొట్టమొదటి హెూంశాఖ మంత్రి ఉప ప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ శాఖ, రాయికల్ పట్టణ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి రోజున ఉదయం ఆరు గంటలకు త్రీ కే రన్ నిర్వహించడం జరిగింది. శివాజీ విగ్రహం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్, గాంధీ చౌక్ ఓల్డ్ బస్టాండ్ నుండి తిరిగి శివాజీ విగ్రహం వరకు త్రీకే రన్ నిర్వహించడం జరిగింది. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నినాదాలతో సాగిన ఈ ర్యాలీ రాయికల్ పట్టణ ప్రజలను ఉత్తేజితలను చేసింది. దీనిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశభక్తిని, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఏఎస్ఐ దేవేందర్, పోలీసులు తిరుపతి, క్రాంతి కుమార్, అశోక్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగుని భూమా గౌడ్, ప్రధాన కార్యదర్శి పొన్నం రమేష్, అసోసియేషన్ సభ్యులు ముక్కెర శేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, వేణు, రవీందర్, సత్యనారాయణ, రవీందర్, మచ్చ శేఖర్, రంజిత్, రత్నాకర్, రమేష్, కౌన్సిలర్లు శ్రీధర్, మహేష్, మనోహర్



స్వామి, బత్తిని భూమయ్య, వినోద్, లక్ష్మణ్ దాదాపుగా 40 కి పైగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి

### లయన్ డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ రమేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 31 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్ డిస్టిక్ జిఎల్ టి కోఆర్డినేటర్ ఎనుగుర్తి రమేష్ అన్నారు. శుక్రవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న నవంబర్ మాసంలో డయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి డయాబెటిక్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్, ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి, డిసి బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్, కొమ్ముల ఆది రెడ్డి, కటకం కళ్యాణ్, ఎలిగేటి అనిల్, పారిపెల్లి శ్రీనివాస్, ఎర్ర సుమన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలను కలిగి ఉండాలి

### - అయ్యప్ప ఆలయ నిర్మానానికి సిమెంట్ అందజేత

### - మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి అక్టోబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం లోని కైలాసం గుట్ట పైన అయ్యప్ప స్వాములు (నివాస స్థలం) నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ ఉప్పల వెంకటేష్ సహకారం కోరగా వెంటనే వీరి నిర్మానానికి సరిపడా సిమెంట్ అందజేస్తానని తెలియజేశారు. అందులో భాగంగా శుక్రవారం స్వాములకు 100 బ్యాగుల సిమెంటును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్, కరాటే రవి సాగర్, ఎస్ఆర్ రవి, రాము గౌడ్,శివ,మహేష్, వీరేశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## రన్ ఫర్ యూనిటీ... ఐక్యమత్యమే మహాబలం....

మాదాపూర్ వార్త మిర్రర్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్‌లో భాగంగా శుక్రవారం నాలెడ్జ్ సిటీలోని టీ హబ్ వద్ద రన్ ఫర్ యూనిటీ పేరిట నిర్వహించిన 2కే రన్‌ను మాదాపూర్ డీసీపీ రితీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఐక్యమత్యమే మహా బలమన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవలన్నారు. రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో సాగిన ఈ రన్‌లో ఔత్సాహికులు 600ల మంది పాల్గొనగా, మాదాపూర్ జోన్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.



## రామజీపేటలో గోపాష్టమి గోపూజా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 31విశ్వహిందూపరిషత్, బి కే ఎస్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల రామాజీపేట గ్రామంలో సీతారామ ఆలయంలో మరియు రాయికల్ పట్టణం లోని శ్రీలలితాంబికా ఆలయం లో శుక్రవారం రోజున గోపాష్టమి దినోత్సవ సందర్భంగా గోపాష్టమి, గోపూజా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల మహేష్ రామాలయ చైర్మన్ కోల రాజు ముఖ్య అతిథులు జిల్లా బి కే ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రావుల లింగారెడ్డి, విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ కాయితీ గంగాధర్, భక్తుల అయిన్లేని భీమ రెడ్డి, ఇద్దాం స్వామిరెడ్డి, ఎనుగంటి నాగరాజు, ఇద్దాం గంగారెడ్డి, మూడపెల్లి రమేష్, భక్తులు, మాతలు పాల్గొనడం జరిగింది.



## శిల్పారామం లో ఆకట్టుకుంటున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్...

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్భంగా నిర్వహిస్తున్న గుజరాత్ హస్తకళా ఉత్పత్తులు అద్దాల డ్రెస్ మెటీరియల్స్, బండిని చీరలు, పటోళ్ల చీరలు, కార్పెట్స్, తోలు బెల్టులు , బ్యాగ్లు, మరెన్నో ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి. ఈరోజు శ్రీకాకుళం నుండి విచ్చేసిన నాట్య గురువులు శ్రీమతి శైలజ శిష్య బృందం మూషిక వాహన, వాణి గణపతి, పుష్పాంజలి, శివోహం, కదిలే నర్సింహుడు, జయ జనార్ధన, ఆత్మరామా, వందేహం, భావములోన, ఓం సర్వాణి, గోవిందనామాలు, అదిగో అల్లదిగో, లలిత హారతి, కొలువైతివరంగశాయి అంశాలను తేజేశ్వర్ రావు, కీర్తన, డింపుల్ , పూజిత, , విమల, త్రయంతీ, ప్రణవి, హమాన్య మలర్, ఢిల్లేశ్వరి, గుణీశ, ధన్విక, అంజనా శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 31

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 31.10.2025, కార్తీక మాసం, శుక్ల పక్షం, శుక్రవారం దశమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, జమున, హర్షిని, హేమలత, ఆది లక్ష్మి, గంగమ్మ, యశోద, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా మాజీ మేయర్ ఇంటింటి ప్రచారం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 : జూబ్లీహిల్స్ నియెజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రచారంలో భాగంగా రెహ్మత్ నగర్ లోని 103వ బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.జూబ్లిహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. అనంతరం మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మంత్రిగా పదవి చేపట్టిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచ కాల్చి సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, రాకేష్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మాట ముచ్చట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన మాట ముచ్చటలో భాగంగా సోమాజిగూడ డివిజన్ శ్రీనగర్ కాలనిలో ఓ టిఫీన్ సెంటర్ లో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి స్థానికులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యల గురించి సబితా ఇంద్రారెడ్డి ఆరాతీయగా. స్థానికులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామలను అమలు చేయకుండా మమ్మల్ని మోసం చేస్తుందని రెండు సంవత్సరాలు గడుస్తున్నా 420 హామీలలో ఒకటి రెండు మినహాయిస్తే పూర్తి స్థాయిలోఅమలు చేయలేకపోయారని ఇకముందు కూడా అమలు చేయలేరని అర్థమైపోయిందని చెప్పిన స్థానికులు ఏదిఏమైనా తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పాలన రావాలని వారి కోరికను వెళ్లబుచ్చారు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మళ్ళీ గాడిన పడాలంటే జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ కి మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా ఐఎస్ఎస్ఓ జాతీయ క్రీడలు- అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ ప్రారంభం..






సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 31...హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఐఎస్-ఎస్ఓ జాతీయ క్రీడలు - అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025-26 ఘనంగా ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఐబీ, కేంబ్రిడ్జ్, జర్మన్, అమెరికన్ బోర్డుల వంటి అంతర్జాతీయ పాఠ్యాంశాలను అందించే 90 ప్రముఖ పాఠశాలల నుంచి 800 మందికి పైగా అథ్లెట్లను ఒకచోటకు చేరారు.ఇంటర్నేషనల్ స్కూల్స్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఈ కార్యక్రమం జరుగుతోంది. అయితే ఈ సంస్థ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ), ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్ ఫెడరేషన్ రెండింటి ద్వారా అధికారికంగా గుర్తింపు పొందింది. ఈ ఛాంపియన్‌షిప్ అంతర్జాతీయ పాఠ్యాంశ పాఠశాలలకు అగ్రశ్రేణి పోటీ వేదికగా మారింది. ఇది జాతీయ క్రీడా రంగాల నుంచి ప్రపంచ క్రీడా రంగాలకు మార్గాలను అనుసంధానిస్తుంది.ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ సహ-హోస్ట్ చేస్తోంది. ఇది విస్తృతమైన విద్య, లాజిస్టికల్, హాస్పిటాలిటీ మద్దతును అందించింది. అయితే ఐఎస్ఎస్ఓ అన్ని ఫీల్డ్, ట్రాక్ ఈవెంట్‌ల కోసం గచ్చిబౌలి స్టేడియంలోని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుంటుంది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఉత్సాహభరితమైన మార్చ్-ఫాస్ట్, ఐఎస్ఎస్ఓ అథ్లెట్ ప్రమాణం జరిగింది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు బాలురు, బాలికల కోసం అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాలలో స్ప్రింట్‌లు, రిలేలు, దూరపు రేసులు, జంప్‌లు, త్రోలో మూడు రోజుల పాటు తీవ్రమైన పోటీ జరుగుతుంది. ఈ సందర్భంగా ఐఎస్ఎస్ఓ డైరెక్టర్ ఆకాంక్ష థాపక్ మాట్లాడుతూ, “అథ్లెటిక్స్ క్రమశిక్షణ, ఓర్పు, పోటీతత్వంతో ఉండాలన్నారు. ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్, గచ్చిబౌలి స్టేడియంలోని ప్రొఫెషనల్ సౌకర్యాల భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం అద్భుతం. ఇది భారతదేశంలో పాఠశాల క్రీడలను అంతర్జాతీయ ప్రమాణాలకు పెంచాలనే మా లక్ష్యాన్ని, ప్రతి విద్యార్థి అథ్లెట్ గా అభివృద్ధి చెందాలనే మా దార్శనికతను ప్రతిబింబిస్తుందన్నారు.అదానీ గ్రూప్ ప్రాథమిక భాగస్వామిగా, క్వా అనేది హైడ్రేషన్ భాగస్వామిగా మద్దతు ఇస్తున్న ఈ ఛాంపియన్‌షిప్.. ప్రతి విభాగంలో నాణ్యత, భద్రత, సమగ్ర అథ్లెట్ అభివృద్ధిని నిర్ధారించే ఐఎస్ఎస్ఓ దార్శనికతను కొనసాగిస్తుంది.ప్రముఖ ఐబీ, కేంబ్రిడ్జ్, జర్మన్, అమెరికన్ పాఠ్యాంశ పాఠశాలల ప్రాతినిధ్యంతో, హైదరాబాద్ ఎడిషన్ ఐఎస్ఎస్ఓ ‘ఒకే దార్శనికత. ఒకే స్పోర్టింగ్ నేషన్’ అనే లక్ష్యంతో భారతదేశంలోని యువతలో క్రీడల ఐక్యత, శ్రేష్ఠత, స్ఫూర్తిని నింపేందుకు ముందుకొచ్చింది.

# నిర్లక్ష్యపు నిలువుటద్దం.. కల్వకుర్తిలో ముంపు పాపం ఎవరిది?

**అక్రమార్కుల దోపిడీకి అధికారుల వంత..!**

**వెంకటాపూర్ గ్రామస్థుల నిర్లిప్తత**

**కాలువ కట్ట ఎత్తు 5 అడుగులు పెంచండి - కసిరెడ్డి నారాయణరెడ్డి**





కల్వకుర్తి అక్టోబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఇది ప్రకృతి సృష్టించిన విపత్తు కాదు. అధికారుల నిర్లక్ష్యం,గ్రామ ప్రజల ఉదాసీనత కలిసి సృష్టించిన మానవ తప్పిదం. మొంథా తుఫాను కేవలం ఒక సాకు మాత్రమే. కల్వకుర్తి నియోజకవర్గంలో కెఎల్ఐ కాలువలకు పడిన గండ్లు, గ్రామాలను ముంచెత్తిన వరద, కన్నీరు పెట్టిస్తున్న పంట నష్టం. వీటన్నింటి వెనుక ఉన్న అసలు దోషులు మట్టి మాఫియా, వారికి వంత పాడిన అధికారులు, తమకేమీ పట్టనట్టు వ్యవహరించిన స్థానిక ప్రజలే!కంటితుడుపు చర్యలతో చేతులు దులుపుకున్న అధికారులువరద నీరు గ్రామాల్లోకి చేరి, పంట పొలాలు సముద్రాలను తలపిస్తున్న వేళ.. ఆర్డీఓ, తాసిల్దార్, ఇరిగేషన్ సిబ్బంది హడావుడిగా పర్యటించడం ఓ తంతుగా మారింది. జేసీబీలతో తాత్కాలిక మరమ్మతులు చేయించి, ఫోటోలకు ఫోజులిచ్చి చేతులు దులుపుకున్నారు. కానీ, ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతమవుతున్నా, కాలువలకు యూటీలు (అండర్ టన్నెల్స్) నిర్మించాలన్న రైతుల మొర ఎందుకు చెవికెక్కలేదు అనే విషయం ఆలోచించాలీ కాలువల పటిష్టతకు కేటాయించిన నిధులు ఏమయ్యాయి? గండ్లు పడకముందే మేల్కొని నివారణ చర్యలు చేపట్టకుండా, ముంపు ముంచుకొచ్చాక మొక్కుబడి పర్యటనలు చేయడం ఎవరిని మభ్యపెట్టడానికి, ఇది ముమ్మాటికీ అధికారుల ఘోర నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం.

**ఏ ఎల్ ఐ కాలువ కట్ట ఎత్తు పెంచాలి..ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదేశం**

వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఓవర్‌ఫ్లో అయిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాలువను గురువారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి పరిశీలించారు. కాలువ పొంగి పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు నష్టపోతున్నారని తెలుసుకున్న ఆయన, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి నష్టం జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలువ కట్ట ఎత్తును తక్షణమే 4 నుంచి 5 అడుగుల మేర పెంచాలని నీటిపారుదల శాఖ డీఈ (డివిజనల్ ఇంజనీర్)కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను వెంటనే ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.

**అధికారుల మౌనమే.. నేటి ఈ ముంపు!**

అక్రమ సంపాదననే ధ్యేయంగా మట్టి మాఫియా వెంకటాపూర్ గ్రామ పరిధి లోని కాలువ గట్ల మట్టిని యథేచ్ఛగా అమ్ముకుంటున్నప్పుడు, ఈ దారుణంపై పత్రికల్లో కథనాలు వస్తున్నప్పుడు.. స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు,అధికారులు ఎందుకు నోరు మెదపలేదు? “మాకేం సంబంధం” అన్నట్టు వ్యవహరించిన ఆనాటి నిర్లిప్తతే, ఈనాడు ఊళ్లను వరద ముంచెత్తడానికి కారణమైంది. కళ్లెదుటే కాలువలు బలహీనపడుతున్నా, చూసీచూడనట్టు పోయిన వెంకటాపూర్ గ్రామస్థుల మౌనం తో పాటు సంబంధిత అధికారులు ఈ ముంపునకు పరోక్షంగా బాధ్యత వహించాల్సిందే. ఇప్పుడు నీట మునిగిన పంటలను చూసి ఆవేదన చెందితే ఏం లాభం ప్రమాదం ముంచుకొస్తున్నప్పుడు మేల్కొని వారు, సర్వం కోల్పోయాక విలపించడం హాస్యాస్పదం.ఇకనైనా కల్వకుర్తి పాలకులు, అధికారులు కళ్లు తెరవాలి. ఈ తాత్కాలిక మరమ్మతుల డ్రామాలు ఆపి, కాలువల శాశ్వత పటిష్టతకు చర్యలు చేపట్టాలి. మట్టిని అమ్ముకొని రైతుల కడుపు కొట్టిన మాఫియాపై, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే, ప్రతి వర్షాకాలం ఈ కన్నీటి గాథ పునరావృతం కాక తప్పదు.

# రైల్వేలలో ప్రమాదాలు, అనుకోని సంఘటనలు, నష్టం మొదలైన వాటికి సంబంధించిన పరిహారం మరియు క్లెయిమ్‌లను పరిష్కరిస్తున్న రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునళ్ళు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 31....సాధారణ ప్రజలు సంబంధిత రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ బెంచ్లలో మాత్రమే కేసులు దాఖలు చేయాలని రైల్వే అధికారులు పేర్కొన్నారు.భారతీయ రైల్వే చట్టం, 1989 లోని సెక్షన్లు 124 %�డ 124ూా% క్రింద ప్రమాదాలు , అవాంఛనీయ సంఘటనలు, నష్టం మొదలైన వాటి వలన ప్రభావితమైన బాధితులకు త్వరగా న్యాయం అందించే లక్ష్యంతో రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ స్థాపించబడినది. ప్రస్తుతం, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిమేరకు , రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (%ఉ%) తెలంగాణ రాష్ట్ర ప్రాంతం కిందకు వచ్చే కేసులకు సికింద్రాబాద్ (%ఉఉ%) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాంతం కిందకు వచ్చే కేసులకు అమరావతి (గుంటూరు వద్ద) (%ఉఉఉ%) మహారాష్ట్ర రాష్ట్ర ప్రాంతం కిందకు వచ్చే కేసులకు నాగ్‌పూర్ %�డ% ముంబై మరియు (%ఉజ%) కర్ణాటక రాష్ట్ర ప్రాంతం కిందకు వచ్చే కేసులకు బెంగళూరులో తన బెంచ్‌లను కలిగి ఉంది. ఇవి ప్రజలు దాఖలు చేసిన కేసులు మరియు వివిధ క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించడం లక్ష్యం తో పనిచేస్తున్నాయి. రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ అధికార పరిధి%ఖ%) రైల్వే ద్వారా రవాణా కోసం రైల్వేలకు అప్పగించబడిన జంతువులు లేదా వస్తువుల నష్టం, విధ్వంసం, చెడిపోవడం లేదా డెలివరీ కాకపోవడం, తక్కువ డెలివరీకి పరిహారం చెల్లించడం.%ఎ%)ఛార్జీల వాపసు, సరుకు రవాణా కోసం చెల్లించిన రుసుం లేదా దానిలో కొంత భాగాన్ని తిరిగి చెల్లించడానికి సంబంధించిన క్లెయిమ్‌లు.%ఏ%) సెక్షన్ 124 మరియు 124-%ూా% కింద రైలు ప్రమాదాలు మరియు ఏవైనా అవాంఛనీయ సంఘటనలలో ప్రయాణికుల మరణం మరియు గాయాలకు పరిహారం.రైల్వే చట్టంలోని సెక్షన్లు 124, 124%ూా% మరియు 125 గురించి సంక్షిప్త వివరణ ఈ క్రింది విధంగా ఉంది -రైల్వే చట్టంలోని సెక్షన్ 124 (రైల్వే బాధ్యత పరిధి): రైల్వేల కార్యనిర్వహణలో , రైలుకు లేదా ప్రయాణికులను తీసుకెళ్తున్న రైలులోని ఏదైనా భాగానికి ప్రమాదం సంభవించినప్పుడు, ఆ మేరకు అటువంటి ప్రమాదం ఫలితంగా మరణం మరియు గాయాల వల్ల కలిగే నష్టానికి మాత్రమే రైల్వే పరిపాలన నిర్దేశించిన మేరకు పరిహారం చెల్లించడానికి బాధ్యత వహిస్తుంది.రైల్వే చట్టంలోని సెక్షన్ 124-%ూా% (అవాంఛనీయ సంఘటనకు పరిహారం): రైల్వేల కార్యనిర్వహణలో, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు అటువంటి అవాంఛనీయ సంఘటన ఫలితంగా ప్రయాణీకుడికి మరణం మరియు గాయాలు సంభవించిన నష్టానికి మాత్రమే, రైల్వే పరిపాలన నిర్దేశించిన మేరకు పరిహారం చెల్లించడానికి బాధ్యత వహిస్తుంది. అయితే, ప్రయాణీకుడు ఈ సెక్షన్ కింద దిగువ తెలిపిన పరిస్థితులలో మరణిస్తే లేదా గాయపడితే ఎటువంటి పరిహారం చెల్లించబడదు: (ఎ) ఆత్మహత్య లేదా ఆత్మహత్యాయత్నం (బి) స్వయంగా కలిగించుకున్న గాయం (సి) అతని స్వంత నేరపూరిత చర్య (డి) మత్తులో మరియు ఉన్మాద స్థితిలో అతను చేసిన ఏదైనా చర్య (ఇ) ఏదైనా సహజ కారణం లేదా వ్యాధి లేదా వైద్య లేదా శస్త్రచికిత్స, ఆ అవాంఛనీయ సంఘటన వల్ల కలిగే గాయం కారణంగా అటువంటి చికిత్స అవసరం అయితే తప్ప.ఈ సెక్షన్ ప్రయోజనం కోసం, ప్రయాణీకుడు అనగా - %ఉ% ) డ్యూటీలో ఉన్న రైల్వే ఉద్యోగి (%ఉఉ%) ఏదైనా తేదీన ప్రయాణీకులను తీసుకెళ్లే రైలులో ప్రయాణించడానికి చెల్లుబాటు అయ్యే టికెట్ లేదా చెల్లుబాటు అయ్యే ప్లాట్‌ఫామ్ టికెట్ కొనుగోలు చేసి, అవాంఛనీయ సంఘటనకు గురైన వ్యక్తి.రైల్వే చట్టంలోని సెక్షన్ 125: సెక్షన్ 124 లేదా 124-%ూా% కింద పరిహారం కోసం దరఖాస్తును రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు గాయం అయిన లేదా ఏదైనా నష్టాన్ని చవిచూసిన వ్యక్తి లేదా ఆ వ్యక్తి అధికారం ఇచ్చిన ఏదైనా ఏజెంట్ ద్వారా, బాధితుడు మైనర్ అయితే సంరక్షకుడు ద్వారా, ప్రమాదంలో లేదా అవాంఛనీయ సంఘటనలో మరణం సంభవించినప్పుడు ఆధారపడినవారు చేయవచ్చు. ఈ సెక్షన్ కింద ఆధారపడిన వ్యక్తి పరిహారం కోసం చేసే ప్రతి దరఖాస్తు ఆధారపడిన అందరూ వ్యక్తుల ప్రయోజనం కోసం ఉండాలి. పరిహారం క్లెయిమ్ చేయడానికి సాధారణ మార్గదర్శకాలు రైల్వే చట్టంలోని సెక్షన్ 124 మరియు 124-%ూా% కింద పరిహారం కోసం దరఖాస్తుదారులు సంఘటన జరిగిన తేదీ నుండి ఒక సంవత్సరం లోపు రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ముందు సంఘటన జరిగిన సంబంధిత రైల్వేలో, రైల్వే యంత్రాంగానికి వ్యతిరేకంగా దరఖాస్తు చేసుకోవాలి. రైల్వే చట్టంలోని సెక్షన్ 124 లేదా 124-%ూా% కింద చెల్లించాల్సిన పరిహారం కోసం దరఖాస్తును ప్రమాదం లేదా అవాంఛనీయ సంఘటన జరిగిన ప్రదేశానికి సంబందించిన ట్రిబ్యునల్ బెంచ్ లేదా హక్కుదారు సాధారణంగా నివసించే ప్రదేశంపై ప్రాదేశిక అధికార పరిధి కలిగిన రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ బెంచ్ ముందు దాఖలు చేయవచ్చు. రైల్వే చట్టం, 1989 లోని సెక్షన్ 124 మరియు సెక్షన్ 124-%ూా% కింద దరఖాస్తుకు సంబంధించి దరఖాస్తు దాఖలు చేయడానికి మరియు సేవ లేదా ప్రక్రియల అమలుకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు. రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు చేయదలసిన వారు బెంచ్ ఉన్న స్థలంపై అధికార పరిధి కలిగిన హైకోర్టుకు చేయవలసి ఉంటుంది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు మహారాష్ట్రలలో నివసించే రైలు ప్రయాణికుల కోసం, సికింద్రాబాద్, అమరావతి (గుంటూరు), బెంగళూరు, బొంబాయి, నాగ్‌పూర్‌లలో రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ బెంచ్‌లు ఉన్నాయి. కేసులను సకాలంలో పరిష్కరించడానికి మరియు క్లెయిమ్ కేసులను త్వరగా పరిష్కరించడానికి తగిన అధికార పరిధి కలిగిన రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ బెంచ్‌లలో మాత్రమే కేసులు దాఖలు చేయాలని దక్షిణ మధ్య రైల్వే బాధిత వ్యక్తులకు విజ్ఞప్తి చేస్తుంది.



## దేశ ఐక్యత కోసం పాటు పడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

### - రన్ ఫర్ యూనిటీ 2 కే రన్ ప్రారంభించిన వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్

ఎల్బీనగర్ 31 అక్టోబర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్‌లో భాగంగా శుక్రవారం ఎన్జీవోస్ కాలనీ వివేకానంద పార్క్ నుండి రన్ ఫర్ యూనిటీ పేరిట నిర్వహించిన 2కే రన్‌ను వనస్థలిపురం ఇన్స్పెక్టర్ తోట మహేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ 2 కే రన్ వివేకానంద పార్కు నుండి గురుద్వార్ రోడ్డు, వనస్థలిపురం పోలీస్ స్టేషన్, రెడ్ ట్యాంక్ మీదుగా నిర్వహించారు. ఈ రన్ లో వనస్థలిపురం పోలీసులు సిబ్బందితో పాటు స్థానిక కాలనీ వాసులు, వివేకానంద పార్కు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రలను నేటి యువత గుర్తించు కోక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది దేశ ప్రజలు 15 ఆగస్టు, 26 జనవరి సెలవు దినముగా ఆలోచిస్తూ వాటి యొక్క ప్రత్యేకతను విస్మరించి చలసాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఐక్యమత్యమే మహా బలమని ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్‌లు రాజేష్, కృష్ణంరాజు, ఎస్సైలు గిరీష్ కుమార్, నాగరాజు, రవి నాయక్, రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కారు విజయం కోసం జోరుగా ప్రచారం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిమాగంటి సునీత గోపీనాథ్ భారీ విజయం సాధించాలని జూబ్లీహిల్స్ ఇంటింటి కీ ప్రచారంలో భాగంగా ఓటర్ల కి శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గోపురాజు శ్రీనివాస్ రావు విజ్ఞప్తి చేశారు . ముఖ్య క్యాంపెయినర్ లు గా వచ్చిన జనగామ ఎం ఎల్ ఏ పల్లా రాజేశ్వరరెడ్డి, మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి లక్ష్మారెడ్డి లతో తోపాటు మాజీ కార్పొరేటర్ రంగారావు,పారునంది శ్రీకాంత్, సగ్గం బిక్షపతి నేత, తదితర శేరిలింగంపల్లి నాయకులు ఇంటింటికీ వెళ్లి పాదయాత్ర ద్వారా ప్రజలకు పాంప్లెట్‌లు పంపిణీ చేస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మరోసారి విజయం సాధించాలి అని, బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ భవిష్యత్తు అని కారు గుర్తుకే ఓటు వేయండి అని ఓటర్లను అభ్యర్థించారు.




## దివంగత ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 31... మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నెక్లెస్ రోడ్ లోని మాజీ ప్రధాని భారత రత్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలతో నివాళులు అర్పించిన టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్సీ లు అనిల్ కుమార్ యాదవ్, బల్మూరు వెంకట్, డిసిసి ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి తదితరులు



## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 31

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, పటేల్ యూత్ అధ్యక్షులు కోల రాజు, ముఖ్య అతిథులు భారతీయ కిసాన్ సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రావుల లింగారెడ్డి, విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ కాయతి గంగాధర్, భూతు అధ్యక్షులు ఎనుగంటి నాగరాజు, సీనియర్ నాయకులు రాజశేఖర్, రవిరాజ్, ఎనిగంటి శంకర్, భూమేష్, రమేష్, భేతి మల్లారెడ్డి, గణేష్, నాగిరెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంగా రాయికల్

### పేరుకే అభివృద్ధి వాస్తవంగా కానరాని వైనం
### మూతపడ్డ డిగ్రీ కళాశాల.. మరుగున పడ్డ ఫైర్ స్టేషన్
### అసంపూర్ణ నిర్మాణంతో మిని స్టేడియం
### మాదిగ కుంట విష జర్వాల కేంద్రం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 31 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో, మండల వ్యాప్తంగా గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అగ్ని మాపక కేంద్రం ఏర్పాటుకు అనేకసార్లు ఉద్యమాలు జరిగాయి. కానీ హామీలు ఇచ్చిన ప్రభుత్వ అధి నాయకులు స్పందనలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. రాయికల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశల ఏర్పాటు కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో గతంలో ఉద్యమాలు నిర్వహించగా ఆనాటి ఎంపీ కల్వకుంట్ల కవిత హామీతో డిగ్రీ కళాశాల ఏర్పాటు కాగ సరైన సిబ్బంది, ఆధ్యపకుల నియమకం లో జాప్యం వహించడంతో ఆనాడు కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల జీవితం అగమ్య గోచనంగా మారడంతో వారు ఇతర కళాశాలలో చేరడం జరిగింది. ప్రస్తుతానికి రాయికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లాగిన్ యాక్టివ్ గా ఉండడం శుభ పరిణామం, కాగా ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పున రుద్ధరించవలసింది గా విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన సమితి సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అగ్నిమాపక కేంద్రం ఉసే లేదు

రాయికల్ లో గత అనేక సంవత్సరాలుగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోరుతూ ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ఉద్యమాలతో పక్కన ఉన్న మండలాలకు మేలు జరిగి అక్కడ అగ్నిమాపక కేంద్రాలు ప్రారంభం కాగ రాయికల్ లో మాత్రం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో పూర్తి జాప్యంతో వ్యవహరిస్తున్నారు. నాయకుల, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజ ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి.

### అసంపూర్ణ నిర్మాణం మనీ స్టేడియం

రాయికల్ పట్టణంలో క్రీడల అభివృద్ధికి మినీ స్టేడియం దోహదపడుతుందని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ ఆనాటి ప్రభుత్వానికి లోక్ సత్తా ద్వార వినతి వెల్లడంతో, ఆనాటి నాయకుల సహకారంతో మినీ స్టేడియాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్మాణం 85 శాతం పూర్తికాగా మరికొద్ది నిర్మాణం కు నిధులు సరిపోకపోవడంతో సంపూర్ణంగా ఆగిపోయింది. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న రాజకీయ శక్తులు పట్టణంలో కీలక క్రీడల అభివృద్ధికి దోహదపడాలంటే మినీ స్టేడియానికి నిధులు కేటాయించేలా తగు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి: లక్ష్మారెడ్డి

### ముస్లింలకు 200 కుట్టు మిషన్ల పంపిణీ

### కాంగ్రెస్ ప్రభుత్వం, KLR కు ధన్యవాదాలు: మైనార్టీ నేతలు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 : ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలే కాకుండా అదనంగా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా 200 మంది ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి హెచ్ యాదయ్య, మార్కెట్ కమిటీ ఇందిరమ్మ కమిటీలు ముస్లిం సోదరీమణులకు అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి లక్ష్మారెడ్డి కృషితో అన్ని వర్గాలకు మేలు, అభివృద్ధి జరుగుతుందని మైనార్టీ నేతలు అన్నారు. కుట్టు మిషన్లతో స్వయం ఉపాధి దొరికిందని మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైన బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటాం...ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 31..... ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన బీసీ కులాల చట్టసభలలో రిజర్వేషన్ల సాధనకై ధర్మదీక్ష కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసి కేంద్రానికి పంపినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ బిల్లును అడ్డుకుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరోపించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లభిస్తే, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో బీసీ బిడ్డలకు పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తాయన్నారు.బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీలు ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీకి పేరు రాకుండా చూడాలనే ఉద్దేశంతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోందని ఆరోపించారు.విద్యావంతులు, విద్యార్థులు, మేధావి వర్గం బీసీ సమాజాన్ని మేల్కొల్పే బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..బీసీ బిల్లు కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టినా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదన్నారు. బీసీలు అంటే వెనుకబడ్డ వారు కాదని వెనుకకు నెట్టివేయబడినవారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు,ఆర్ కృష్ణయ్య ,జాజుల శ్రీనివాస్ గౌడ్, కోదండరామ్, విశారదన్, జస్టిస్ ఈశ్వరయ్య ,రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు, డాక్టర్ నిజ్జన రమేష్, డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్,సాంబశివ గౌడ్, డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ ,లింగస్వామి కురుమ,రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, కోరే కుమార్, స్వామి,అరుణ్,సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి లో ఏబీవీపీ ఆధ్వర్యంలో భిక్షాటన



కొండ మల్లేపల్లి అక్టోబర్ 31 వార్త మిర్రర్ :

ఏబీవీపీ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి నగరంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, దినేష్, విక్రమ్, చందు, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ వెంటనే ఆపాలి

### నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి




దేవరకొండ అక్టోబర్ 31 వార్త మిర్రర్ : ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పళ్ళ పర్వత్ రెడ్డి భవన్ దేవరకొండ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాద ఎదిరించి నాటి కార్మిక సంఘం నాయకులు రహస్య జీవితాలు గడిపి తమ ప్రాణాలను త్యాగం చేసి స్వాతంత్రాన్ని సాధించుకోవడం జరిగింది 1920 బొంబాయి నగరంలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని 106 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని 1920 లో బొంబాయి నగరంలో ఆవిర్భవించి కార్మిక సంఘం పెట్టుకునే హక్కు కావాలని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి యూనియన్ పెట్టుకుని హక్కు చట్టాన్ని 1926 లో సాధించుకోవడం జరిగిందని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయిన ఆశించిన అభివృద్ధి జరగలేదని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 29 చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కార్మికులను పో ట్టగొట్టే విధంగా లేబర్ కోడు తెచ్చారని 100 మంది ఉంటేనే కార్మిక సంఘాలు పెట్టుకునే విధంగా లేబర్ కోడ్లు తేవడం జరిగిందని వాటిని వెంటనే రద్దు చేయాలని దేశంలో 43 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని వారికి ఉద్యోగ భద్రత సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని ప్రతి కార్మికునికి ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకటరాములు ఏఐటీయుసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు నీల వెంకటయ్య ఏఐటియుసి మండల కార్యదర్శి అలమని మల్లయ్య పగిళ్ల బుచ్చయ్య గోదాసు కృష్ణయ్య పొట్ట రామేశ్వరమ్మ వెంకటయ్య అయోధ్య వెంకటమ్మ దేవరాజ్ లక్ష్మ జంగమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.